## మంత్రి కేటీఆర్ సమక్షంలో ప్రజాప్రతినిధులు చేరిక



మిర్జా జిలానీబేగ్‌కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి కేటీఆర్

ఇంద్రవెల్లి, అక్టోబర్ 15 : మండలంలోని కాంగ్రెస్, బీజేపీలకు చెందిన పలువురు మండల ప్రజాప్రతినిధులు మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో నిర్వహించిన సమావేశంలో మండల కోఆప్షన్ సభ్యుడు మిర్జా జిలానీబేగ్, కేస్లాపూర్ ఎంపీటీసీ మడావి భీంరావ్, ప్రముఖ నాయకుడు జాదవ్ ప్రకాశ్‌కు మంత్రి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్, మండల నాయకులు పాల్గొన్నారు.



కేస్లాపూర్ ఎంపీటీసీ భీంరావ్‌కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి కేటీఆర్

## అధికార ప్రతినిధిగా దుర్గం శేఖర్

ఎదులాపురం, అక్టోబర్ 15 : రాష్ట్ర గిరిజనేతరుల సంఘం అధికార ప్రతినిధిగా దుర్గం శేఖర్ నియమితులయ్యారని రాష్ట్ర అధ్యక్షుడు భారత్ వాగ్మారే అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని దుర్గం ట్రస్ట్ కార్యాలయంలో సంఘం అధికార ప్రతినిధిగా దుర్గం శేఖర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తానని, గిరిజనేతరుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

# పటాకులు కాల్చి.. స్వీట్లు పంచి

- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై సంబురాలు
- ఉత్సాహంగా పాల్గొన్న పార్టీ శ్రేణులు

ఎదులాపురం, అక్టోబర్ 15 : బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టో ప్రజా సంక్షేమ మేనిఫెస్టో అని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. మ్యానిఫెస్టో ప్రకటించడంతో పాటు సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఎమ్మెల్యే జోగు రామన్న బీ-ఫాం తీసుకున్న సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పటాకులు కాల్చి, స్వీట్లు పంచి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా మ్యానిఫెస్టో తయారు చేయడం హర్షణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ జహీర్ రంజానీ,పట్టణ అధ్యక్షుడు అలాల్ అజయ్, జిల్లా ఉపాధ్యక్షుడు విజ్జగిరి నారాయణ, బీసీ పట్టణ అధ్యక్షుడు దాసరి రమేశ్, రాజు, బుట్టి శివకుమార్, నాయకులు పాల్గొన్నారు.

**భోరజ్‌లో..**

జైనథ్, అక్టోబర్ 15 : బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై హర్షం వ్యక్తం చేస్తూ భోరజ్‌లో పార్టీలో నాయకులు సంబురాలు చేసుకున్నారు. స్వీట్లు పంచి, పటాకులు కాల్చి 'జై బీఆర్ఎస్' అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ యాదవ్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు ఊశన్న, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రభాకర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బేల: సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

బేల, అక్టోబర్ 15 : బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రావుత్ మనోహర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పటాకులు కాల్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గంభీర్‌ఠాక్రే, సతీశ్‌పవార్, జక్కుల మధుకర్, ప్రమోద్‌రెడ్డి, దేవన్న, ఇంద్రశేఖర్, సురేశ్, సంతోష్, సునీల్, గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.


**నార్నూర్‌లో..**

నార్నూర్, అక్టోబర్ 15 : సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోతో పాటు ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి బీ ఫామ్ తీసుకున్న సందర్భంగా మండల కేంద్రంలోని గాంధీచౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకులు పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ గజానంద్‌నాయక్, సహకార సంఘం ఇన్‌చార్జి చైర్మన్ సురేశ్, మాజీ జడ్పీటీసీ రూపావతి జ్ఞానోబాపుష్కర్, ఎంపీటీసీ పరమేశ్వర్, కోఆప్షన్ సభ్యుడు షేక్ దస్తగిరి, పీఏసీఎస్ డైరెక్టర్ దుర్గే కాంతారావు, పట్టణాధ్యక్షుడు ఫిరోజ్‌ఖాన్, భీంపూర్ సర్పంచ్ రాథోడ్ విష్ణు, మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్‌ఖాసీం, ఐటీడీఏ డైరెక్టర్ మడావి మాన్కు, బీఆర్ఎస్వీ ఆసిఫాబాద్ నియోజక వర్గ ఇన్‌చార్జి కోరల మహేందర్, రాథోడ్ సుభాష్, శివాజీ, బషీర్, దీపక్, మాల్కుపటేల్ పాల్గొన్నారు.




నార్నూర్: పటాకులు కాలుస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



మణియార్‌పూర్‌లో ప్రచారం చేస్తున్న ఎంపీపీ వనితాఠాక్రే, బీఆర్ఎస్ నాయకులు

బేల, అక్టోబర్ 1 5: ఆదిలాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రావుత్ మనోహర్, బేల ఎంపీపీ వనితాఠాక్రే అన్నారు. ఆదివారం బేల మండలం సదల్‌పూర్‌లోని బైరాందేవ్, మహాదేవ్, భవానీమాత, విఠల్‌రుకుంబాయి ఆలయాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. మండలంలోని సాంగిడి , బెదోడ, గూడ, మణియార్‌పూర్, దహిగావ్, చప్రాల, చాంద్‌పల్లి , సోన్‌ఖాస్ గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే జోగు రామన్న చేసిన అభివృద్ధిని గుర్తు చేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గంభీర్‌ఠాక్రే, సతీశ్‌పవార్, ప్రమోద్‌రెడ్డి, మధుకర్, దేవన్న, ఇంద్రశేఖర్, సంతోష్, వాడ్కర్‌తేజ్‌రావ్, సర్పంచ్‌లు , ఎంపీటీసీలు పాల్గొన్నారు.



చప్రాలలో ప్రచారం చేస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రావుత్ మనోహర్, నాయకులు

## ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రం ప్రారంభం




మాట్లాడుతున్న ట్రస్ట్ చైర్మన్ యూనిస్ అక్బానీ

ఎదులాపురం, అక్టోబర్ 15 : జిల్లా కేంద్రంలో రైతు బజార్ ముందు ఉన్న సెంట్రల్ టవర్‌లో మైనార్టీ బాలబాలికల కోసం ఆదిలాబాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ఆదివారం ట్రస్ట్ చైర్మన్ యూనిస్ అక్బానీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ భవిష్యత్‌లో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అబ్దుల్ కలాం జన్మదినం సందర్భంగా పేద విద్యార్థుల కోసం ఉచిత శిక్షణ ఏర్పాటు చేయడం అనందంగా ఉందన్నారు. శిక్షణ కోసం 15 కంప్యూటర్లు అందించిన మహ్మద్ దానియల్‌ను సన్మానించారు. ప్రతి రోజూ సాయంత్రం 4.30 నుంచి 6.30 గంటల వరకు శిక్షణ కొనసాగుతుందన్నారు. ఆసక్తిగల విద్యార్థులు 9440061555, 9440724494 నంబర్లను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో జామతే ఉల్మా హింద్ అధ్యక్షుడు మౌలానా అబుబకర్, మౌలానా అస్లం, అజీమ్, ఖైరాత్‌అలీ, అమన్‌చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అర్ఫత్, కార్యదర్శి యాకుబ్, ఉపాధ్యక్షుడు పార్థసారథి పాల్గొన్నారు.

## జోగు రామన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి

ఎదులాపురం, అక్టోబర్ 15 : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్నను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని వార్డు ఇన్‌చార్జి విజ్జగిరి నారాయణ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని దుర్గనగర్‌లో 9వ వార్డు ముఖ్యకార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు ఎన్నికల సమరంలో క్రియాశీలంగా పని చేయాలన్నారు.

## 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

ఎదులాపురం, అక్టోబర్ 15 : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అమరులైన పోలీసుల ముఖచిత్రాలతో అతి సుందరమైన నూతన స్థూపం ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 19న జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పెద్దసంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. 21న అమరవీరుల స్థూపానికి కలెక్టర్, ఎస్పీ, పోలీస్ అధికారులు నివాళులర్పిస్తారన్నారు. అలాగే 28, 29, 30 వరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఆన్‌లైన్ వీడియోకాన్ఫరెన్స్ ద్వారా విద్యార్థులకు పోలీసులు వినియోగించే ఆయుధాలు, పోలీసుల విధులు, అత్యవసర పరిస్థితుల్లో చేయాల్సిన పనులపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు, యువత ,ఔత్సాహిక ఫొటోగ్రాఫర్లు ,వీడియోగ్రాఫర్లకు పోలీసులు చేసిన సేవలకు సంబంధించిన ఫొటోలు , రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మకాలు, షార్ట్‌ఫిలీం, ఫొటోగ్రఫీ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. వీడియోలను ఈ నెల 30వ తేదీలోగా జిల్లా పోలీసు ముఖ్యకార్యాలయంలో, ఎన్ఐబీ , ఐటీకోర్ కార్యాలయాల్లో అందించాలన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబురాలు

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 15: జిల్లా కేంద్రంలోని డాక్టర్ రవి కిరణ్ యాదవ్ సాయి వైకుంఠ ట్రస్ట్‌లో మగ్గం, ఎంబ్రాయిడరీ, టైలరింగ్‌లో శిక్షణ పొందుతున్న యువతులు, మహిళలు, దసరా నవరాత్రులు సందర్భంగా బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రస్ట్ చైర్మన్ రవి కిరణ్ యాదవ్ హాజరై మహిళలు, టీచర్లు, వారి కుటుంబ సభ్యులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ రవి, సభ్యులు శ్రీనివాస్, మహేందర్, రామన్న, ఆశన్న యాదవ్, కావేటి రమేశ్ యాదవ్, సతీశ్, టీచర్లు పెందూర్ లక్ష్మి, అందుగుల శ్రావణి, వీణ పాల్గొన్నారు.